BHARATH SAMACHAR DIGITAL

15, నవంబర్ 2025, శనివారం భారత్ సమాచార్

నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం



భారత్ సమాచార్, నల్గొండ జిల్లా: నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం జరిగింది. చిన్న పిల్లల వార్డులో ఇంజెక్షన్లు వికటించి 17 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డులో వైద్యులు వికటించిన ఇంజెక్షన్లు చేసారని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. కాసేపటికే అస్వస్థతకు గురైన చిన్నారులకు వాంతులు, విరోచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

© 2025 Bharath Samachar